Andhra Jyothi                                    D- 16/01/14

ఆంధ్రజ్యోతి
హైదరాబాద్
గురువారం, 16 జనవరి, 2014

# నుమాయిష్ 2014 సందర్శకుల సందడి

## సందర్శకుల వెల్లువ..



మెట్రో రైలు స్టాల్‌లో సందర్శకులు

నుమాయిష్‌లో ఏర్పాటుచేసిన మెట్రోరైలు స్టాల్‌కు సందర్శకులు వెల్లువెత్తుతున్నారు. సంక్రాంతి సెలవులు కావడంతో ప్రజలు, ముఖ్యంగా యువత ఈ స్టాల్‌ను సందర్శించి, మెట్రో రైలు విశేషాలు, వివరాలను తెలుసుకుంటున్నారు. ఒక్క మంగళవారం రోజునే దాదాపు లక్షమందికి పైగా సందర్శకులు ఈ స్టాల్‌ను సందర్శించారని, ఈ సమయంలో తొక్కిసలాట జరగకుండా చూసేందుకు 9 మంది పోలీసులతో భద్రత కూడా ఏర్పాటుచేశారని మెట్రోరైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. మెట్రో మోడల్ కోచ్‌ని కూడా ఇక్కడ ఏర్పాటుచేయడంతో ప్రజలు ఆసక్తిగా వచ్చి, అందులో సౌకర్యాలు, మెట్రో స్టేషన్లు, మార్గాలు, ధరలు.. ఇలా అన్ని వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేశారు. ముఖ్యంగా మెట్రో రూట్‌మ్యాప్‌లో తమ కాలనీ ఎక్కడుంది, దాన్నుంచి మెట్రో రైలు స్టేషన్ ఎంతదూరంలో ఉందనే అంశంపై ఎక్కువమంది దృష్టి సారించారు. పెరుగుతున్న రద్దీని దృష్టిలో పెట్టుకుని వీలైనంత వరకు సందర్శకులు ఎక్కువ హడావుడి ఉండని సమయాలు చూసుకుని అప్పుడు వచ్చేలా చూసుకోవాలని ఈ సందర్భంగా ఎన్వీఎస్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.